# ప్రజల రక్షణ భద్రత జిల్లా పోలీసుల బాధ్యత

- బీంపూర్ మండలం వడూర్ గ్రా మంలో కమ్యూనిటీ కాంటాక్ట్
- 40 బైకులు, రెండు ఆటోలు, రెండు టాటా ఏస్, ఒక మ్యాక్స్ స్వాధీనం
- 8 బాటిల్ల దేశి దారు స్వాధీనం
- సైబర్ క్రైమ్, డైల్ హండ్రెడ్, షీ టీమ్స్, గంజాయి, గుడుంబా వాటిపై అవగాహన
- ఉదయం 5 గంటల నుండి గ్రా మంలో కమ్యూనిటీ కాంటాక్ట్
- అదనపు ఎస్పీ ఆపరేషన్స్ బి సురేందర్ రావు

5లో

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 22-11-2025 | పేజీలు: 16



# రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాము

- అందరి సహకారంతో సురక్షిత ప్రయాణం అందించడానికి సిద్ధం
- రామగుండము పోలీసు కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

7లో



# సైబర్ మోసానికి గురైన మండల వాసి

జన్నారం,నవంబర్22(ప్రజాజ్యోతి)



జన్నారం మండలంలోని ఏఆర్ఎస్ కళాశాల ప్రిన్సిపల్ ముత్యం సతీష్ సైబర్ క్రైమ్ మోసానికి గురయ్యారు.అతనికి తెలవకుండానే అతని అకౌంట్ లో నుంచి రూపాయలు 1,34,500 సైబర్ క్రైమ్ మోసగాళ్లు లూటీ చేశారు. ముందుగా 1,10,000 అతని అకౌంట్లో నుంచి కట్ అవ్వగానే అతను బ్యాంకు కు వెళ్లాడు. అకౌంట్ చెక్ చేస్తున్న సమయంలోనే మిగతా డబ్బులు పోయాయని వాపోయాడు.బాధితుడు ముత్యం సతీష్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తన డబ్బులు తమకి ఇప్పించాలని పోలీసులను కోరారు.



# సన్నగిల్లిన ఆశలు..

- డిసిసి అధ్యక్షుల జాబితావిడుదల
- ఆశావాహుల ఆశలు గల్లంతు
- ఆదిలాబాద్‌కు నరేష్ జాదవ్
- నిర్మల్‌కు వెడ్మ బొజ్జు పటేల్
- ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లాకు ఆత్రం సుగుణక్క
- మంచిర్యాల కు పిన్నింటి రఘునాథ్ రెడ్డి
- ఉత్కంఠకు తెరదించిన ఏఐసిసి

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 22, (ప్రజా జ్యోతి)

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ), తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) లు ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీ నేతల లో నెలకొన్న ఉత్కంఠ కు తెర దించాయి. గత కొంతకాలంగా డిసిసి అధ్యక్షులు నియామకం కోసం కసరత్తును చేస్తున్న తరు ణంలో అనేక మంది నాయకు లు అధ్యక్ష పీఠములు కైవసం చేసుకు నేందుకు పోటీపడ్డారు. ఎత్తులకు పై ఎత్తుగా పైరవీలు చేశారు. పోటీపడి కార్యకలా పాలు నిర్వహించారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న ఉ త్కంఠకు తెరపడింది.

3లో

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం

**చీరల పంపిణీలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**ఖానాపూర్ నవంబర్ 22( ప్రజా జ్యోతి):** రాష్ట్రంలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ గ్రూపు ల్లోని కోటి మంది మహిళల లకు కోటీశ్వరులు చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే వేడుమ బొజ్జు పటేల్ అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మక ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ శనివారం లాంచనంగా ప్రారంభించి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఖానాపూర్ పట్టణంతోపాటు పెంబి కడం దుస్తురాబాద్ మండలాల్లో సైతం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం లో మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత మహిళలకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని మహిళలు అభివృద్ధి చెందుతూనే ఆ కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని భావించి మహిళలకు ఒక సోదరుడు లాగా సారే కింద నాణ్యమైన చీరల పంపిణీ శ్రీకారం చుట్టారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, ఇల్లు లేని నిరుపేదలకు మహిళల పేరు మీదనే ఇందిరమ్మ ఇల్లు ఈ స్తున్నామని ఈ ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దే నని అన్నారు. త్వరలోనే 2500 అందించి, కళ్యాణ లక్ష్మి కింద పేదింటి ఆడ బిడ్డలకు తులం బంగారం కూడా ఇవ్వడానికి త్వరలోనే ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా నెరవేరుస్తారని ఇవ్వని హామీలను సైతం అమలు చేస్తున్నారని అన్నారు. గతంలో ప్రభుత్వం 10 సంవత్సరాలు పాలించి ఒక్కరికైనా రేషన్ కార్డులు ఇచ్చారా పక్కా ఇల్లు మంజూరు చేశారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని సీఎం రేవంత్ రెడ్డికి అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పడిగెల భూషణ్, ఆత్మ చైర్మన్ తోట సత్యం, వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్ జడ్పీ సీఈవో గోవింద్, డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, ఏపీడి శోభారాణి, తహసిల్దార్లు సుజాత రెడ్డి, ప్రభాకర్, ఖానాపూర్ ఎంపీడీవో రమాకాంత్, ఎం పి ఓ చిక్యాల రత్నాకర్ రావు, ఏపిఎం మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ధోనికేని దయానంద్, నిమ్మల రమేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దు



**కడెం, నవంబర్ 22(ప్రజా జ్యోతి):** రైతులు పండించిన ధాన్యం మధ్య దళారులకు అమ్మి నష్ట పోవద్దని, వారికి ప్రభుత్వం మద్దతు ధరను కల్పించేందుకు రై తులకు అందుబాటులో ధా న్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కానీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు వివక్ష చూపుతున్నారని, మండలంలోని ఆయా గ్రామాల రై తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని లింగా పూర్, ఎలగడప తదితర గ్రామాల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో వరి ధాన్యపు కొనుగోలు కేంద్రా లను ఏర్పాటు చేశారు. మండ లంలోని మాసాయిపేట గ్రామం లో మాత్రం ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయక పోవడంతో గ్రామ రైతులు అధికారులు, ప్రజా ప్రతినిధుల పై ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తారనే నమ్మకం తో నే ధాన్యాన్ని తీసుకొచ్చి పది రోజులకు పైనే అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. రై తులు పండించిన ప్రతి గింజ ను కొనుగోలు చేస్తామని, ఎవరూ అధైర్యపడొద్దని,ఓ వైపు అ ధికారులు, ప్రజాప్రతినిధులు పే ర్కొంటున్నప్పటికీ తమకు మా త్రం భరోసా లేకుండా పోయిందంటున్నారు పలువురు రైతులు వరి కోతలు కోసి, ధాన్యాన్ని కేంద్రాల వద్దకు తీసుకు వ చ్చామని , వర్షాలు పడితే ధాన్యం తడిసి ముద్దయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని విజ్ఞప్తిచేస్తున్నారు.

**కొనుగోలు కేంద్రం ప్రారంభించాలి**

గ్రామంలో ధాన్యపు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని చెప్పారు. అందుకే తాను కొనుగోలు కేంద్రానికి పది రోజుల క్రితమే ధాన్యాన్ని తీసుకొచ్చాను. కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయక పోవడంతో ఇబ్బంది లు పడుతున్నాను. కేంద్రం వద్ద పోసిన వడ్లకు ఎలాంటి భద్రత లేదు. పందుల, కోతుల బెడద ఉంది. రోజంతా ధాన్యం రాశుల కాపలాఉంటున్నాం. వాతా వరణ పరిస్థితుల దృష్ట్యా వర్షం పడి ధాన్యం తడిస్తుందో ఏమో అని ఆందోళనకు గురవుతున్నాం.




# కార్పొరేట్ల ప్రయోజనాలు కాపాడే నాలుగు లేబర్ కోడ్స్ జీవోల రద్దు

**టి యు సి ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాజన్న**

**నిర్మల్, నవంబర్ 22 (ప్రజాజ్యోతి):** నిర్మల్ కేంద్రంలో ఈరోజు బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ గా విభజిస్తూ జీవో విడుదల చేయడం జరిగింది. ఈ జీవో ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ నిర్మల్ జిల్లా కేంద్రంలో టియుసిఐ ఆధ్వర్యంలో జీవో ప్రతులను దగ్ధం చేయటం జరిగింది. ఈ సందర్భంగా టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాజన్న మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను సవరణ చేస్తూ కార్మిక హక్కులను కాలరాసే విధంగా ,కార్మికుల శ్రమలను కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టే విధంగా ఉన్నాయని, కార్మికుల ప్రయోజనాలకు ఆటంకంగా ఉన్నాయని, సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్న చట్టాలే సరియైన పద్ధతిలో అమలు కాకపోవడంతో కార్మికులకు కనీస వేతనాలకు నోచుకోలేని పరిస్థితిలో ఉన్నారని ఇప్పటికీ కనీస వేతనాలు కార్మికులు పొందుతాలేరని కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ ఐడి కార్డులు కూడా లేని పరిస్థితుల్లో ఉన్నారని వారు తెలిపారు. కావున కార్మికులకు వ్యతిరేకమైన,విడుదల చేసిన జీవో ను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఎం. బక్కన్న జిల్లా సహాయ కార్యదర్శి ఎం. ఎస్. గంగన్న కోశాధికారి ఎండి.గఫూర్ టి యు సి ఐ జిల్లా నాయకులు కిరణ్. గంగాధర్. శ్రీనివాస్ .శంకర్ .రమణ. నారాయణ. తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి పోటీల్లో జాఫ్రాపూర్ విద్యార్థుల సత్తా, ప్రథమ స్థానం కైవసం

**సోన్, నవంబర్ 22(ప్రజా జ్యోతి):** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రస్థాయిలో జరిగిన చెకుముకి విజ్ఞశాస్త్ర ప్రతిభ పాటవ పోటీలలో నిర్మల్ జిల్లా సోన్ మండలం జాఫ్రాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల బృందం తెలుగు మీడియం విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి ప్రశంసపత్రాన్ని గెల్చుకుంది. ఈ విజయం సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి పరమేశ్వర్,ఇంచార్జ్ హెడ్మాస్టర్ వినోద్, ఉపాధ్యాయులు హరిహరనాథ్, అనిత, అసిఫ్ అలీ,శ్రీనివాస్, విజయమాల,ఇర్ఫాన్ విద్యార్థులను అభినందించారు.



# సన్న గిల్లిన ఆశలు....

ఏఐసీసీ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమి టీ (టిపిసిసి) ఎట్టకేలకు జిల్లా అధ్యక్షులను నియమిస్తూ తా జాగా ఉత్తర్వులు జారీ చేసిం ది. గత కొంత కాలంగా పోటీ పడ్డ నేతల ఆశలు గల్లంత య్యాయి. అధిష్టానం తీవ్రంగా కసరత్తు చేసి డిసిసి అధ్యక్షుల ను నియమించింది. తెలంగాణ రాష్ట్రంలో డిసిసి అధ్యక్షులను ఖరారు చేస్తూ శనివారం సా యంత్రం జాబితా విడుదల చేశారు. దీంతో తీవ్రంగా పోటీ చేసిన నాయ కులందరి తల రా తలు మార్చేసింది. ఎంతో ఆశ పెట్టుకున్న నాయకులంద రి ఆశలు గల్లంతయ్యాయి. ఆ దిలాబాద్ డిసిసి అధ్యక్షునిగా ఏ ఐసిసి కార్యవర్గ సభ్యుడుగా కొన సాగుతున్న నరేష్ జాదవ్ కు పదవిని కట్టబెట్టింది. నిర్మల్ జిల్లా అధ్యక్షునిగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు గా ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్కకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చే సింది. మంచిర్యాలకు పిన్నింటి రఘునాథరెడ్డికి అప్పగిస్తూ అ ధిష్టానం ఆదేశాలు ఇచ్చింది. గతంలో డిసీసీ అధ్యక్షులుగా కొన సాగిన వారికి ఈ సారి ఎ వరికీ కూడా అవకాశం ఇవ్వలే దు. ఈ సారి కొత్తవారికి అధ్యక్ష పదవులను కట్టబెట్టారు. ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లాలో ఇద్దరు గిరిజన నేతలకు అవకాశం క ల్పించారు. ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షుడి కోసం కంది శ్రీనివాస రెడ్డి తోపాటు బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ టిపిసిసి ప్ర ధాన కార్యదర్శి గండ్రత్ సు జాత, మాజీ జడ్పీటిసి సభ్యు డు గోక గణేష్ రెడ్డి లు తీవ్ర ప్ర యత్నాలు జరిపారు. అయిన ప్పటికీ వారి ప్రయత్నాలు విఫ లమయ్యాయి. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న డిసిసి అధ్య క్షులు నియామక ప్రక్రియను అ ధిష్టానం పూర్తి చేసింది. ఇక స్థా నిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సన్నదమవుతోంది. గత కొంతకాలంగా డిసిసి అధ్యక్షు ల నియామకం తర్వాతనే స్థా నిక సంస్థలకు ఎన్నికలు నిర్వ హిస్తున్నట్లు సమాచారం అం దింది. గతంలోనే డిసిసి అధ్య క్షుల నియామకం జాబితా ప్రక టించాల్సి ఉండగా అని వార్య కారణాలవల్ల వాయిదా వేసిన ట్లు తెలుస్తోంది. అయితే ఈ సారి వాటిని పూర్తి చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. డిసిసి అధ్యక్షులు నియామక ప్రక్రియ ను సైతం పూర్తి చేసింది.



## రైతు కల్లాల్లో కంటి ఆరోగ్యం అవగాహన సదస్సు

**చిత్ర మిషన్ ఐ కేర్ ఫౌండర్, చైర్మన్ దాస్ రెడ్డిమల్ల**

**ఖానాపూర్ నవంబర్ 22 (ప్రజా జ్యోతి):** రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటను నూర్పిడి చేస్తున్న సమయంలో కల్లాల వద్ద రైతులు తమ కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చిత్ర మిషన్ ఐ కేర్ ఫౌండర్, చైర్మన్ ఏసుదాస్ రెడ్డి మల్ల అన్నారు. శనివారం ఖానాపూర్ మండలంలోని పాత తర్లపాడు, మేడంపల్లి, గ్రామాలలో రైతు కల్లాల్లో కంటి ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి ఆరోగ్యం , రక్షణ కోసం, తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు సూచనలు చేశారు. కంటి చూపు సరిగా ఉంటే జీవితంలో ఎలాంటి పరిస్థితి అయినా ఎదుర్కోవచ్చునని ఆయన సూచించారు. ఆయన వెంట సంతోష్ ,మల్లేష్ ,రైతులతో పాటు పలువురు పాల్గొన్నారు

## కలెక్టర్ రాజర్షి షా ను సన్మానిం చి న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 22, (ప్రజా జ్యోతి):** జల సంరక్షణలో ఆదర్శంగా ని లిచి ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా జాతీయ అ వార్డు అందుకున్నారు.ఈ సం దర్భంగా శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో టి పిసిసి ఉ పాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇం చార్జ్ ఆత్రం సు గుణక్క, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీ కాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణు లతో కలిసి ఆయనను శాలు వాతో ఘనంగా సన్మానించా రు. జాతీయ స్థాయిలో ప్రశంస లు అందుకుంటూ జిల్లాకు గౌర వం తీసుకురావడం పట్ల సుగు ణక్క హర్షం వ్యక్తం చేశారు. ప్ర జల అవసరాలను దృష్టిలోఉం చుకుని మరిన్ని ప్రజాప్రయోజ న కార్యక్రమాలు అమలు చే యాలని, జల సంరక్షణలో జి ల్లా దేశానికి ఆదర్శంగా నిలవా లని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సు నిల్ జాదవ్, మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖ ర్, సంతోష్ జాదవ్, కిసాన్ కాం గ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తడి సిన వెంకట్ రెడ్డి, మావల మం డల మాజీ ఎంపీపీ అట్ల గోవర్ధ న్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ మెంబ ర్ రహీమ్ ఖాన్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు గౌతం, ఎస్ కె అలీమ్, కుదురు పాక సురేష్, వసీం, దత్తు, సముల ఖాన్, అప్సర్ ఖాన్ సాహిమ్



ఖాన్, అఫ్సర్ ఖాన్, రహిమాన్ ఖాన్, ఫెరోజ్ ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ నాయకులు...**

పలుమార్లు జాతీయ అవార్డు లు అందుకున్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ని శని వారం పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మా నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు గిమ్మ సంతోష్, బండారి సతీష్ , సందనర్సింగ్, చిన్న య్య , ప్రశాంత్ తదితరులు పా ల్గొన్నారు. మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. అదిలాబాద్ జిల్లాకు వన్నె తె చ్చి అదిలాబాద్ పేరు రాష్ట్రం లో, దేశంలోనే మారు మోగే విధంగా చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా కి అదిలాబాద్ పట్ట ణ ప్రజల తరపున ప్రత్యేక ధ న్య వాదాలు తెలిపారు.

# చప్రాల గ్రామంలో శ్రీ రామ్ మందిరం భూమి పూజ



**అదిలాబాద్ టౌన్ నవంబర్ 22 ( ప్రజా జ్యోతి ) :** బేల మండలంలోని చప్రాల గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీరామ మందిరానికి గ్రామ ప్రజలు శనివారం భూమి పూజ చేశారు. తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన మందిరాలలో కాంగ్రెస్ ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి చొరవతో చెప్రాల గ్రామం కు మందిరం రావడం సంతోషకరమని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాలేకపోయినా గుడికి నిధులు మంజూరు కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. శ్రీరామ మందిరం మంజూరు చేసినందుకు కంది శ్రీనివాసరెడ్డికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## మాజీ మంత్రి జోగు రామన్నని కలిసిన బెల్లూరి అయ్యప్ప సే వా సమితి నూతన కార్యవర్గం

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 22, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్ర సమీ పంలో ఉన్న బెల్లూరి అయ్యప్ప సేవాసమితి నూతన కార్యవ ర్గం సభ్యులు మాజీ మంత్రి జోగు రామన్న నీ శాంతినగర్ లోని తన నివాసంలో శనివా రం కలిశారు. నూతన కార్యవ ర్గాన్ని పరిచయం చేసుకొని వా రిని శాలువాతో ఘనంగా సత్క రించి అభినందనలు తెలిపా రు. అనంతరం జోగు రామన్న ను శాలువాతో కమిటీ సభ్యు లు సత్కరించారు. రెట్టింపు ఉ త్సాహంతో ఆధ్యాత్మికతను చాటుకోవాలని అన్నారు. నూ తన కమిటీకి తమ వంతు పూ ర్తి సహకారం ఉంటుందని తెలి పారు. అనంతరం ఈనెల 26న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్ర హ్మణ్యేశ్వర స్వామి షష్టి వేడు కలు బెల్లూరి అయ్యప్ప స్వా మి ఆలయంలో ఘనంగా నిర్వ హించడం జరుగుతుందని ఈ వేడుకలను విజయవంతం చే యాల్సిందిగా కోరుతూ నూత న కమిటీ సభ్యులతో కలిసి క రపత్రాన్ని విడుదల చేశారు. ఎ ల్లప్పుడూ తన వంతు పూర్తి స హకారం ఉంటుందని తెలిపా రు. కమిటీ సభ్యులకు ఎలాం టి విన్న పాలనైనా దృష్టికి తీ సుకొస్తే సత్వరా పరిష్కారాని కి కృషి చేస్తామని తెలిపారు. నూతన కమిటీ సభ్యులు అ ధ్యక్షులు చందా గణేష్,సత్యం. కోశాధికారి గౌరు లక్ష్మన్ నర్సిం గరావు. మధుకర్, రాకేష్ రెడ్డి. ప్రమోద్, గోపి, నరేష్. కళామ రుగుల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన మహేంద్ర (మ్యాదరి ) సంఘం

**ఖానాపూర్ నవంబర్ 22( ప్రజా జ్యోతి):** ఖానాపూర్ పట్టణ మహేంద్ర మ్యదరి సంఘం ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో శనివారం స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కి వినతి పత్రం



సమర్పించారు సంఘం సమర్పించారుకమ్యూనిటీ హాల్ కు 20.లక్షలు మంజు రి చేయాలనీ కోరారు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మదిరె సత్యనారాయణ పట్టణ అధ్యక్షులు మదిరె రాము ప్రధానకార్యదర్శి పెద్దులు ఉపాధ్యక్షులు హరీష్ కాశాధికారి సతీష్ సీనియర్ నాయకులు గైని నర్సయ్య బుచ్చన్న రాజేశ్వర్ శ్రీనివాస్ నవీన్ సంఘం సభ్యులు పాల్గొన్నారు



# బి ఆర్ఎస్ ప్రభుత్వంలో ఆల యాల అభివృద్ధికి ప్రాధాన్యత

**మాజీ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్**

**ఆదిలాబాద్ టౌన్, నవంబర్ 22, (ప్రజా జ్యోతి):** ఆధ్యాత్మిక బాటలో పయని స్తూ ప్రశాంత జీవనాన్ని గడపా లని మాజీ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. ప ట్టణంలోని శాంతి నగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీ శివ పంచాయతన సహిత అభ యాంజనేయ స్వామి దేవాల య విగ్రహ ప్రతిష్టాపన ఉత్స వాలు వైభవంగా జరుగుతున్న నేపథ్యంలో వివిధ పూజాది క్ర తువుల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటి నిర్వాహకులు ఆయన కు సాదరంగా స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అనంతరం విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలకు సంబంధించిన వి వరాలను తెలియచేశారు. ఈ మేరకు మాజీ మున్సిపల్ చైర్మ న్ జోగు ప్రేమేందర్ మాట్లాడు తూ గత బి ఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఆలయాల అభివృ ద్ధికి విశేష ప్రాధాన్యతను ఇచ్చి నట్లు తెలిపారు. ఆలయాల ని ర్మాణాలతో ఆధ్యాత్మిక భావన వెల్లి విరుస్తుందని పేర్కొన్నారు. భగవంతుడి కృపతో ప్రజలం తా సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో భాస్కర్, చిన్న గంగారాం, రాజశేఖర్, అశోక్, రమేష్, మ ల్లయ్య, సాగర్, రవి, రాకేష్, హరీష్, కాలనీవాసులు మహి ళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీఎంఆర్ సరఫరా వేగవంతం చేయండి

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 22, (ప్రజా జ్యోతి):** జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్ ) సరఫరాను వేగ వంతం చేయాలని జిల్లా కలెక్ట ర్ రాజార్షి షా మిల్లర్లను ఆదేశిం చారు. శనివారం కలెక్టర్ ఛాం బర్ లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లా డుతూ ఇప్పటికే ప్రభుత్వం విధించిన గడువు లు ముగు స్తున్న నేపథ్యంలో మిల్లర్లు స న్నబియ్యం మిల్లింగ్, సి. ఎం. ఆర్ సరఫరా పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సమయానికి సి.ఎం. ఆర్ సరఫరా చేయని మిల్లర్ల పై చర్యలు తప్పవని హెచ్చరించి న కలెక్టర్, డిసెంబర్ నెలాఖరు లోపు వందశాతం సి.ఎం.ఆర్ సరఫరా పూర్తి చేయాల్సిందే నని స్పష్టం చేశారు. ప్రతి వారం సరఫరా పురోగతి పై యాక్షన్ ప్లాన్ రూపొందించి నివేదికలు సమర్పించాలని మిల్లర్లకు ఆదే శాలు జారీ చేశారు. అదేవిధం గా, సన్నబియ్యం పూర్తిగా మి ల్లింగ్ చేసి సమయానికి సివిల్ సప్లై గోదాములకు అందజే సే లా తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా పౌర సరఫరాల అధికా రులకు సూచించారు. ప్రభు త్వం నిర్దేశించిన నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, నిర్ల క్ష్యం సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశం లో అదనపు కలె క్టర్ శ్యామల దేవి, జిల్లా పౌర సరఫరాల అ ధికారి నందిని, సంస్థ జిల్లా మే నే జర్ సుధారాణి, అధికారు లు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీల్లో పిల్లలకూ పాల సరఫరా

**రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 22, (ప్రజా జ్యోతి):** అంగన్‌వాడీ కేంద్రాల్లోని మూ డు నుంచి ఐదేళ్ల పిల్లలకు పో షక విలువలున్న పాలను సర ఫరా చేయాలని రాష్ట్ర ప్రభు త్వం నిర్ణయించింది. దీనిని మొదటగా ములుగు జిల్లాలో ప్రయోగాత్మకంగా చేపట్టింది. తర్వాత రాష్ట్రమంతటికీ వర్తిం పజేయనుంది. రాష్ట్ర పాడిపరి శ్రమాభివృద్ధి సమాఖ్యకు చెంది న విజయడెయిరీ నుంచి పాల సరఫరాకు ఆదేశించింది. ప్రస్తు తం రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో నమోదైన గర్భిణు లు, బాలింతలకు రోజూ 200 మిల్లీలీటర్ల చొప్పున మొత్తం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా 15 లక్షల లీటర్ల పాలను విజయ డెయిరీ నుంచి సేకరించి పంపి ణీ చేస్తున్నారు. రాష్ట్రమంతటా పిల్లలకు 100 మి.లీ.ల చొ ప్పున పంపిణీకి పది లక్షల లీ టర్ల పాలు అవసర మవుతా యని గుర్తించారు. ఈ మేరకు పాల సరఫరా కోసం విజయ డె యిరీకి ఆదేశాలు ఇచ్చారు. అ త్యంత నాణ్యత గల టెట్రాప్యా క్‌లలో ఈ పాలను విజయ డె యిరీ సరఫరా చేయనుంది. పి ల్లలకు పంపిణీ దృష్ట్యా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నా మ ని విజయడెయిరీ ఎండీ చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు.

# కౌలు రైతులకు సోయా%-% మొ క్కజొన్న కొనుగోలులో సడలింపు

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 22, (ప్రజా జ్యోతి):** కౌలు రైతుల కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున సదుపాయాలు కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. శనివా రం సాయంత్రం కలెక్టరేట్ స మావేశ మందిరంలో వ్యవసా య, ఉద్యాన, మార్కెటింగ్ శాఖలతో సమీక్ష నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌలు రైతులు పత్తితోపాటు సోయాబీన్, మొ క్కజొన్న పంటలను కూడా ఓటిపి విధానంతో విక్రయిం చుకునే అవకాశం కల్పించా మని తెలిపారు. ఈ విషయా న్ని ప్రతి మండలంలో రైతులకు చేరేలా విస్తృత ప్రచారం చే యాలని వ్యవసాయ అధికారు లను ఆదేశించారు. ఎకరాకు 7 క్వింటాళ్లకుపైగా దిగుబడి వ చ్చిన రైతులకు 12 క్వింటాళ్ల వరకు అమ్మేలా ఏఈఓ లు ని ర్ధారించాలి అని అన్నారు. డిజి టల్‌గా నమోదు కాని (ఎన్ డి ఎస్ ) కౌలు రైతులకు మద్దతు ధరతో పంటల విక్రయం చేసు కునేందుకు ప్రభుత్వం ప్రత్యేక అనుమతి ఇచ్చిందని కలెక్టర్ తెలిపారు. ఆర్ ఎస్ ఎస్ ఎస్ పోర్టల్‌లో నమోదైన రైతుల వి వరాలు నేరుగా అగ్రి%-%ఎంఎస్ పి పోర్టల్‌కు లింక్ చేశామని వె ల్లడించారు. మార్కెట్‌కు వచ్చి నపుడు రైతులు ఆధార్, బ్యాం క్ పాస్‌పుస్తకం వివరాలను పో ర్టల్‌లో పొందుపరిచి నమోదు చేయాలని, తర్వాత బయోమె ట్రిక్ ధృవీకరణ ఆధారంగా పం ట కొనుగోలు చేసి తక్కట్టు ప త్రం జారీ అవుతుందని



చెప్పా రు. కౌలు రైతులు రైతు భరోసా ఆన్లైన్ వ్యవస్థ ద్వారా మార్క్ ఫెడ్ కొనుగోళ్లకు అనుసంధాన మైందని తెలిపారు. రైతులు వ్యవసాయ అధికారులను సం ప్రదించి తమ వివరాలు నమో దు చేయించుకోవాలని సూచిం చారు. సందేహాల నివృత్తికి 63 00001597 నంబర్‌కు కాల్ చే యాలని సూచించారు. జిల్లాలో వ్యవసాయ యంత్రాంగం కో సం 5,193 వ్యవసాయ పని ముట్లకు రూ. 380 లక్షలు మం జూరు చేశామని కలెక్టర్ తెలి పారు. సన్న, చిన్నకారు, ఎస్సీ %-%ఎస్టీ మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ, ఇతరులకు 40 శాతం సబ్సిడీపై రోటావేటర్లు, కల్టివేటర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# జిల్లా పర్యటనకు వచ్చిన ఐఏ ఎస్ అధికారులకు సౌకర్యాలు

**14 మంది శిక్షణ ఐఏఎస్ అధి కారులకు కలెక్టర్ స్వాగతం**

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 22, (ప్రజా జ్యోతి) :** ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ కు చెందిన ఐఆర్ఎస్, ఐఏఎ స్, ఐఆర్ఎంఎస్, ఐపీఓఎస్, ఐడిఏఎస్, ఐఈఎస్ అధికారు లు జిల్లాలో పర్యటనకు వచ్చి న సందర్భంగా శనివారం కలె క్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబం ధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడు తూ జిల్లా పర్యటనకు వచ్చిన 14 మంది శిక్షణ అధికారులకు స్వాగతం పలికి వారిని పరిచ యం చేశారు. బేల మండలం లోని అవళ్‌పూర్ గ్రామం, తల మడుగు మండలంలోని దేవా పూర్, సోనాల మండల కేంద్రం లో మూడు బృందాలుగా విభ జించి పర్యటన నిర్వహించను న్నట్లు తెలిపారు. అదనంగా ఆ దిలాబాద్ మున్సిపాలిటీ పరిధి లోని ఒక వార్డులో కూడా క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టనున్న ట్లు పేర్కొన్నారు. గ్రామీణ మౌ లిక సదుపాయాలు, ఆరోగ్యం, విద్య, పారిశుధ్యం, వ్యవసా యం, జీవనోపాధి తదితర అం శాలపై శిక్షణ అధికారులు అ ధ్యాయనం చేయనున్నట్లు తె లిపారు. ఆదిలాబాద్ జిల్లా



గు రించి వివరిస్తూ, జిల్లాలో వివి ధ మతాలు, కులాల ప్రజలు సామరస్యంగా నివసిస్తున్నార ని అన్నారు. అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అ ధ్యాయనం చేసి, త్వరలో జరగ నున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వాటి నిర్వహణపై పరిశీలన చేయవచ్చని సూచిం చారు. క్షేత్ర పర్యటనకు సంబం ధించి అన్ని ఏర్పాట్లు పూర్త య్యాయని, పర్యటన ముగిం పులో తాము చేసిన అధ్యా యన ఫలితాలపై సూచనలు ఇవ్వాలని శిక్షణ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమా వేశంలో స్థానిక సంస్థల అదన పు కలెక్టర్ రాజేశ్వర్, డీ ఆర్ డీ ఓ రవీందర్, డీఏఓ శ్రీధర్, డీ ఎం హెచ్ఓ నరేందర్, పరిశ్రమ ల శాఖ జీఎం పద్మభూషణ్ రాజ్, రీజనల్ ట్రైనింగ్ మేనేజ ర్ ప్రభాకర్ స్వామి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నా రు.

# విజ్ఞాన్ ప్రత్యేక పాఠశాల సేవ లు ప్రశంసనీయం

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 22, (ప్రజా జ్యోతి):** ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల సేవలందించడంలో విజ్ఞాన్ ప్రత్యేక పాఠశాల ప్రతినిధులు చూపుతున్న సేవ భావన ప్రశంసనీయం అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని యోగా భవన్‌లో విజ్ఞాన్ ప్రత్యేక పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిదండ్రుల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించి సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలున్న పిల్లలను సంరక్షించడం ఓ గొప్ప సేవ అని పేర్కొన్నారు. ఎటువంటి ప్రత్యేక సపోర్ట్ లేకుండా పిల్లల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులను అభినందించారు. పిల్లలలోని లోపాలతో పాటు వారి ప్రతిభను, ఆసక్తులు, నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహిస్తే వారు సమాజంలో సమానంగా ఎదగగలరని చెప్పారు. చదవడం, రాయడం వంటి ప్రాథమిక విద్య నేర్పడం ద్వారా వారు స్వయం సమర్థత సాధించేందుకు సహాయపడతుందని చెప్పారు. పిల్లల భవిష్యత్తు విషయంలో తల్లిదండ్రులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, ప్రభుత్వం తరపున అన్ని విధాలా



సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ప్రభుత్వం భవిత కేంద్రం ద్వారా పలు సేవలు, పథకాలు అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. విజ్ఞాన్ ప్రత్యేక పాఠశాలకు రెంట్ పద్ధతిలో స్థలం కేటాయింపు, ఆర్థిక సహాయం వంటి విషయాలపై అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పిల్లల ఆరోగ్య సదుపాయాల పరంగా రిమ్స్‌లో అన్ని వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇటీవల ప్రత్యేకంగా చిన్నారుల కోసం ఉచిత గుండె వ్యాధి వైద్య శిబిరం నిర్వహించామని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ యశోద, సైకాలజిస్ట్ శ్రీహరి, విద్యా కౌన్సిలర్ మహిపాల్, ఉపాధ్యాయురాలు స్వప్న, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎల్ల వేళలా అండగా ఉంటాం

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 22, (ప్రజా జ్యోతి):** బాధిత కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పోలీసు సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ హామీ ఇచ్చారు. శనివారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయంలో, జూన్ మాసంలో ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఎం నాగేశ్వరరావు అనారోగ్యంతో పరమపదించడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులైన భార్య ఎం అనసూయ, కుమారుడు ఎం చందులను పోలీసు ముఖ్య కార్యాలయానికి ఆహ్వానించి, వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ద్వారా కార్పస్ ఫండ్‌లో వచ్చిన లక్ష రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఎలాంటి సందర్భంలో నైనా జిల్లా పోలీసు యంత్రాంగం అందుబాటులో ఉంటే సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. మిగిలిన ప్రభుత్వ ద్వారా వచ్చే లబ్ధి త్వరగా



అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. వచ్చిన డబ్బును అక్రమ శిక్షణతో వాడుకోవాలని సూచిస్తూ ఎలాంటి పరిస్థితుల్లో నైనా పోలీసు సహాయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, పోలీసు కార్యాలయం సూపరింటెంట్ సులోచన, సిబ్బంది దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# కోట్లాది కార్మిక కుటుంబాల్ని చీకటిపాల్జేసే లేబర్ కోడ్ల అమలు కోసం మోడీ సర్కార్ గ్రీన్ సిగ్నల్

**మంచిర్యాల ,22,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** కోట్లాది కార్మిక కుటుంబాల్ని చీకటిపాల్జేసే లేబర్ కోడ్ల అమలు కోసం మోడీ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, ఇది భారత కార్మికవర్గ చరిత్రలో బ్లాక్ ఫ్రైడేఅని , ఇది పారిశ్రామిక, కార్పొరేట్ వర్గాల చరిత్రలో గుడ్ ఫ్రైడే అని వివిధ కార్మిక సంఘాల నాయకులు అన్నారు . భారత కార్మిక వర్గం, ఈ లేబర్ కోడ్ లను తరిమికొట్టే వరకు మొక్కవోని దీక్షతో పోరాడాలని పిలుపునిస్తున్నామన్నారు .శనివారం వారు మాట్లాడుతూ, దాదాపు యాభై కోట్ల కార్మిక కుటుంబాల జీవితాల్ని చీకటిపాలు చేసే లేబర్ కోడ్స్ అమలు కోసం మోడీ ప్రభుత్వం ఈరోజు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, పైగా ప్రధాని మోడీ ట్వీట్ చేస్తూ, “ఇది స్వాతంత్ర్యం తర్వాత కార్మికవర్గ ప్రయోజనార్థం చేపట్టిన సంస్కరణల్లో ఒకటి” అని ఆత్మస్తుతి చేసుకున్నారన్నారు . ఈ చీకటి చట్టాల అమలు బడా పెట్టుబడిదారీ వర్గాలకు వరం వంటిది. కార్మిక వర్గానికి శాపం వంటిదని, ఇప్పుడున్న 29 లేబర్ చట్టాలు కల్పిస్తున్న కనీస సౌకర్యాలు, హక్కులను సైతం ఇక అధికారికంగా కాలరాయడమే అన్నారు . చట్టబద్ధ హక్కుల్ని చట్ట విరుద్ధంగా కాలరాసే దశ నుంచి ఇక చట్టబద్ధంగా కాలరాసే దశకు మలుపు తిరిగే చీకటి పరిణామమిదని, ఆచరణలో పారిశ్రామిక, కార్పొరేట్ వర్గాల దాడికి శ్రామిక, కార్మికవర్గాల్ని బలిపశువు చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమిదని, నేడు దేశ, విదేశీ కార్పొరేట్ వర్గాలకు “శుభ శుక్రవారం” (గుడ్ ఫ్రైడే) కాగా, శ్రామిక కార్మికవర్గాలకు “చీకటి శుక్రవారం” (బ్లాక్ ఫ్రైడే) గా చరిత్రలో నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి మనీ రామ్ సింగ్, ,ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి. చాంద్ పాషా, ఎస్టిజికెఎస్ రాష్ట్ర కన్వీనర్ ఏ . మహేందర్, లు పాల్గొన్నారు.





# ప్రజల రక్షణ భద్రత జిల్లా పోలీసుల బాధ్యత

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 22, (ప్రజా జ్యోతి):** నేరాల అదుపునకు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అదనపు ఎస్పీ ఆపరేషన్ బి సురేందర్ రావు తెలిపారు. ప్రజల భద్రత, రక్షణ జిల్లా పోలీసుల బాధ్యతగా అభివర్ణించారు. భీంపూర్ మండలంలోని వడూర్ గ్రామంలో ఉదయం 5 గంటల నుండి జిల్లా పోలీసులతో కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రజల రక్షణ భద్రతా చర్యల్లో భాగంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకూడదని తెలిపారు. రోడ్డుపై ప్రయాణించే సమయంలో ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. ఎట్టి పరిస్థితులను మాదకద్రవ్యాల బారిన పడకుండా వాటికి దూరంగా ఉండాలని గాంజాయి, గుడుంబా, లాంటివి జీవన విధానానికి ప్రాణహాని కలగజేస్తాయని తెలిపారు. ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ నందు సరైన ధ్రువపత్రాలు లేనటువంటి 40 ద్విచక్ర వాహనాలను, రెండు ఆటోలను, రెండు టాటా ఏస్, ఒక మ్యాక్స్ తాత్కాలికంగా సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖీలలో ఎనిమిది బాటిల్ల దేశీ దారు లభ్యమైందని, వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు పెరిగిపోయిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ, జైనథ్, సిఐ జి శ్రావణ్, భీంపూర్ ఎస్ఐ విక్రమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్ కాలనీలో మాల ధరించిన అయ్యప్ప స్వామి భక్తులు

**డిసెంబర్ 8న అయ్యప్ప స్వాముల మహా సంగమం పడిపూజా**



**మంచిర్యాల ,22,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ కాలనీ అయ్యప్ప సేవా సన్నిధానం అయ్యప్ప భక్తులు శనివారం అయ్యప్ప స్వామి మాలాధారణ చేశారు. శ్రీరాంపూర్ అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభఅధ్యక్షుడు బొడ్డు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బాస్కర్ల రాజేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ సాదు వీరభద్రస్వామి, ఉపాధ్యక్షుడు చకిలం శ్రావణ్ చింటుల ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులు గోదావరి పున్యస్నానం ఆచరించి అయ్యప్ప దేవాలయంలో గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమా చార్యులుచే అయ్యప్ప స్వామి మాల ధరించారు. అయ్యప్ప భక్తులకు దీక్షా నియమాలు ఉపదేశించి నిష్టగా 41 రోజులు అయ్యప్ప స్వామి పూజలు చేసి శభరిమలకు ఇరుముడి దాల్చి వెల్లాలని గురుస్వామి ఈ సందర్భంగా కోరారు. అయ్యప్ప స్వామి దీక్షతో భక్తులకు ఏకాగ్రత, క్రమ శిక్షణ పెరుగుతుందన్నారు. డిసెంబర్ 8 న ( సోమవారం) శ్రీరాంపూర్ కాలనీ ప్రగతి స్టేడియంలో కేరళకు చెందిన సంజీవ నంబూద్రి గురుస్వామిచే అయ్యప్ప స్వాముల మహా సంగమం, సామూహిక మహా పడిపూజా నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే అయ్యప్ప స్వాములచే అగ్నిగుండాల ప్రవేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సీహెచ్ సదానందం, వేణు, సహాయ కార్యదర్శి కొండాల్రెడ్డి, శ్రావణ్, బన్నీ, సభ్యులు మెడవేణ చందర్, ఎస్ సతీష్, మల్లెత్తుల శ్రీనివాస్, జక్కన రమేష్, మోహన్, రామలింగం, రమేష్, శివ, దాసరి నవీన్, మల్యాల రవిందర్, చకిలం సాయి, కళ్యాణ పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులలో గర్భవతులకు సరైన సౌకర్యాలు

**డాక్టర్ అప్పల ప్రసాద్, ప్రోగ్రాం ఆఫీసర్**

**మంచిర్యాల ,22,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** ప్రైవేట్ ఆసుపత్రులలో గర్భవతులకు సరైన సౌకర్యాలు కలిగించాలని, అదేవిధంగా అందిస్తున్న వైద్య సేవలను వివరములను వాటికి సంబంధించిన ధరలను గోడ పైన అతికించాలని మంచిర్యాల జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అప్పల ప్రసాద్ ఆదేశించారు. అతికించిన వాటిని చూడడం జరిగినది అదేవిధంగా లేబర్ రూమ్ లో సాధారణ ప్రసవాలకు సంబంధించిన వివరాలను ఉంచాలని ఆదేశించారు. మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత ఆదేశానుసారము జిల్లాలోని ప్రైవేటు నర్సింగములు ఆసుపత్రులను తనిఖీల్లో భాగంగా శనివారం శ్రీలత ఆసుపత్రిని తనిఖీ చేశారు . ఈ ఆస్పత్రిలో జరుగుతున్న ప్రసవాలపైన, సి సెక్షన్ సిజేరియన్లు, సాధారణ ప్రసవాలు, గర్భవతులకు అందిస్తున్న వైద్య సేవలు, ప్రసవమైన తర్వాత ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు పైన తనిఖీ చేసి తగు వివరాలను సేకరించారు . ఈ ఆసుపత్రిలో అక్టోబర్ నెలలో 40 ప్రసవాలకు గాను 38 ప్రసవాలు సిజేరియన్లుగా మొదటి కాన్పునకు చేయడం ప్రైమీ ప్రసవాలు ఎందుకోసం సిజేరియన్లు చేశారని ఆడిట్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ అప్పల ప్రసాద్ ప్రోగ్రాం ఆఫీసర్ మాట్లాడుతూ, మీ ఆసుపత్రిలో ముఖ్యంగా ప్రతి గర్భవతికి సౌకర్యం కల్పించడం, స్కానింగ్ వివరములను నమోదు చేయడము, సాధారణ ప్రసవం కోసం ప్రయత్నం చేయడం, అదేవిధంగా సౌకర్యాలు కల్పించడం, అందిస్తున్న వైద్య సేవలు, వాటి ధరల పట్టికలను గోడపై అతికించడం,



వైద్యుల, వైద్య సిబ్బంది వివరాలను , ఫోన్ నెంబర్ తో సహా అతికించడం, ప్రతి గర్భవతికి కౌన్సిలింగ్ నిర్వహించి అందిస్తున్న వైద్య సేవలు వాటి ధరలను తెలియజేయడము, ఫార్మాసిస్టు ద్వారా మందులను విక్రయించడం చేయాలని ఆదేశించారు. 38 ప్రైమీ ప్రసవాలు వాటి వివరాలను సేకరించి ఎందుకోసం చేశారని, వాటి వివరాలను కూడా సేకరించారు . ఈ కార్యక్రమ సమీక్షలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అప్పల ప్రసాద్ ,డాక్టర్ శివప్రసాద్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, శ్రీలింగారెడ్డి, వెంకటేశ్వర్ , సి హెచ్ ఓ లక్ష్మణస్వామి, ఆరోగ్య సిబ్బంది శ్రీలత, ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీలత , నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు

# మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికుల జీతభత్యాలు వెంటనే ఇప్పించాలి

**ౘ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు**

**మంచిర్యాల ,22,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికుల జీతభత్యాలను వెంటనే ఇప్పించాలని శనివారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సంపత్ కుమార్ కు మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు సుధామల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో కార్మికులు కలిసి వినతి పత్రం సమర్పించారు . ఈ సందర్భంగా మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు హరికృష్ణ మాట్లాడుతూ , మంచిర్యాల మున్సిపాలిటీ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు కావలసిన జీతాలు ఇప్పటివరకు రాకపోవడంతో కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, మరో వారం రోజులు అయితే రెండు నెలలు పూర్తికావస్తున్నాయన్నారు . అదేవిధంగా 60 సంవత్సరాల పైబడిన వారి స్థానంలో వారి కుటుంబం నుంచి ఒక్కరికి ఉద్యోగం కల్పించాలని, కార్మికులు చనిపోయిన వారి కుటుంబంలో నుంచి ఒక్కరికి ఉద్యోగం అవకాశం కల్పించాలని, 60 సంవత్సరాల పైబడి వారి పేర్లను సిడిఎంఏకు పేర్లు పంపించవలసిందిగా కోరామన్నారు . లేదా మీ సంబంధిత జిల్లా కలెక్టర్ తో మాట్లాడి లేదా సిడిఎంఏ తో నైనా మాట్లాడి వారికి ఉద్యోగ అవకాశాలు



కలిపించవలసిందిగా మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం కోరుతున్నదన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, బూడిద శ్యాం కుమార్, ఆవుల శ్రీనివాస్, ఆత్మకురి తిరుపతి, చిప్పకుర్తి లింగయ్య,కొయ్యల వెంకటి,, పూదెర్ల సతీష్, పూల రాజేందర్, జబెర్రీ హబీబ్, తేలేటి గోపాల్, అన్నం అంజయ్య,, ఎనిగందుల శ్రీనివాస్, సైదుల కుమార్, గడ్డం రమేష్, అల్లంల రామచందర్, కుందారపు రవీందర్, ఎండి సాబీర్, బొడ్డు శ్రీనివాస్, మార్కపులి శ్రీనివాస్ , కార్మికులు పాల్గొన్నారు.

# ప్రమాదకరమైన మూల మలుపు వద్ద చెట్ల పొదలు తొలగింపు

**జైపూర్: నవంబర్ 22 (ప్రజా జ్యోతి):** ప్రమాదకరమైన మూలం మలుపు వద్ద చెట్ల పొదలను సంబంధిత శాఖ అధికారులు శనివారం తొలగించారు,జైపూర్ మండలంలోని పెగడపల్లి సింగరేణి పవర్ ప్లాంట్ చిన్న గేటు సమీపంలోని ప్రమాదకరమైన మూలమలుపు స్థానికులకు భయం కలిగించే స్థితి నుంచి బయటపడింది. రహదారి ఇరువైపులా దట్టంగా పెరిగిన చెట్ల పొదలు వాహనాలకు అడ్డంకిగా మారి తరచూ ప్రమాదాలు చోటుచేసుకోవడంతో ఇటీవల పత్రికలో వార్త ప్రచురించడంతో మండల అధికారులతో పాటు (ఆర్ అండ్ బి) అధికారులు అప్రమత్తమై స్థలాన్ని పరిశీలించి వెంటనే చర్యలు చేపట్టి రహదారి పక్కన పెరిగిన దట్టమైన చెట్ల పొదలను పూర్తిగా తొలగించారు. మలుపు వద్ద ఇరువైపులా స్పష్టంగా కనిపించేలా శుభ్రపరచడంతో ప్రయాణికులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



# జైపూర్‌లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**జైపూర్: నవంబర్ 22 (ప్రజా జ్యోతి):** జైపూర్ లో అర్హులైన మహిళలకు ఇందిరా మహిళ శక్తి చీరలను పంపిణీ చేశారు,గ్రామలల్లో మహిళా సంఘానికి కేటాయించిన చీరలను డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ కిషన్ శనివారం అందజేశారు. పంపిణీ కార్యక్రమంలో అర్హులైన మహిళల పేర్లను నమోదు చేసి ఒక్కొక్కరికి చీరలు అందించారు, చీరలు కేటాయింపు, పంపిణీ విధానం, లబ్ధిదారుల వివరాలు అధికారుల పర్యవేక్షణలో జరిగినట్టు వారు తెలిపారు, ఈ మేరకు వారు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా చేస్తున్న పథకాల అమలు గ్రామీణ స్థాయిలో సులభంగా జరుగుతోందని, అర్హులందరికీ చీరలు చేరేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వనజ రెడ్డి, ఎంపీడీఓ సత్యనారాయణ, మహిళా సంఘం అధ్యక్షురాలు మద్దుల సునీత, స్థానిక నాయకులు రిక్కుల శ్రీనివాసరెడ్డి, ఫయాజ్ పాల్గొన్నారు.

# సజ్జు జట్టు విజయం ఫ్రెండ్‌షిప్ కప్ సీజన్ – 1 కైవసం.



**మందమర్రి, నవంబర్ 22(ప్రజాజ్యోతి):** సింగరేణి హైస్కూల్ మైదానంలో జరిగిన ఫ్రెండ్షిప్ కప్ సీజన్ -1 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్లో సజ్జు జట్టు 42 పరుగుల తేడాతో వండర్ స్టోన్స్ జట్టుపై విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన సజ్జు జట్టు 12 ఓవర్లలో 109 పరుగులు చేసింది. పచ్చమట్ల శ్రీకాంత్ 31, ధార శశి 28 పరుగులతో రాణించారు. లక్ష్య చేదనలో వండర్ స్టోన్స్ జట్టు 67 పరుగులకే ఆలౌట్ అయింది. సజ్జు బౌలర్ సాయి ధారావత్ 3 వికెట్లు తీసి మ్యాచ్‌లో కీలక పాత్ర పోషించాడు. సాయి ధారావత్‌కు మాన్ ఆఫ్ ది మ్యాచ్, ధార శశికి మాన్ ఆఫ్ ది సిరీస్ బహుమతులు లభించాయి. విజేతలకు బహుమతులను ఎస్ఐ రాజశేఖర్ అందజేశారు. పోటీలను నిర్వహించిన తిరుపతి రెడ్డిని ఈ సందర్భంగా సత్కరించారు. ఫైనల్‌ను పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు వీక్షించగా, సజ్జు జట్టు విజయం అనంతరం సంబరాలు జరుపుకుంది.

# మిట్టపల్లి వాసికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**జైపూర్: నవంబర్ 22 (ప్రజా జ్యోతి):** మిట్టపల్లి గ్రామానికి చెందిన రాజ్‌కుమార్ అనే వ్యక్తి కి ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) కింద మంజూరైన రూ. 37,759 విలువైన చెక్కును శనివారం కాంగ్రెస్ నాయకులు డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రిక్కుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులతో చెక్కును లబ్ధిదారునికి చేరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదకాలంలో ప్రజలకు అండగా నిలవడం కోసం ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా వేగంగా సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. సహాయం అందడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారని అన్నారు.



## సీనియర్ సిటిజన్ డీఎస్సీ బోసు ను సన్మానించిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం

**మంచిర్యాల ,22,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం, అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా వివిధ రంగాలలో విశేష కృషి చేసిన మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 28వ వార్డు లక్ష్మీ నగర్ ని సీనియర్ సిటిజన్ డీఎస్సీ బోసు ను మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆద్వర్యం లో శనివారం పూల బొకే అందజేసి శాలువాతో ఆత్మీయ సన్మానం చేశారు . ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, బోసు దేశ రక్షణ కొరకు జవానుగా, సింగరేణిలో చార్జిందు గా, కార్మిక సంఘం నాయకునిగా , ఆయుర్వేద డాక్టర్ గా వివిధ రంగాలలో విశేష కృషి చేసి ప్రజలకు సేవలు అందించారని కొనియాడారు . పది కాలాలపాటు చల్లగా జీవించే విధంగా ఆశీర్వదించాలని ఆ భగవంతున్ని ప్రార్థించినారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, నాయకులు జంజిరాల నారాయణ, ఆడిచర్ల రాజేశం, రామ్ దాస్, పి శ్రీనివాస్, దేవులపల్లి లక్ష్మీనారాయణ, చిప్ప రామస్వామి, సత్యనారాయణ, బాపు, బి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాము

**మంచిర్యాల ,22,నవంబర్ (ప్రజాజ్యోతి ) :**



రోడ్డు ప్రమాద రహిత ప్రాంతం లక్ష్యంగా పోలీస్ శాఖ, అన్ని శాఖలను సమన్వయం చేసుకుని రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ వేంపల్లి – ముల్కల బ్రిడ్జ్, గుడిపేట వద్ద ఉన్న బ్రిడ్జ్, ఇతర ప్రాంతాలలో ఆర్ అండ్ బి శాఖ, ఎక్సైజ్, ఆర్టీవో, హైవే ఇంజనీర్ అధికారులు వీరితో పాటు గ్రామ రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యుల సమన్వయంతో కలిసి శనివారం పర్యటించారు . గతంలో ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం వాటిల్లిన 'బ్లాక్ స్పాట్' లను స్వయంగా పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలకు గల సాంకేతిక కారణాలను విశ్లేషించి, తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఆయా చోట్ల ప్రమాదాలు పునరావృతం కాకుండా తగు సూచనలు చేశారు. బ్లాక్ స్పాట్ ల వద్ద స్పీడ్ బ్రేకర్లు, లైటింగ్, రంబుల్ స్టిక్స్, వేగనియంత్రణ సూచికలు, రాంగ్ రూట్లో వాహనాలు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కమీషనరేట్ పరిధిలో తరుచూ ప్రమాదాలు జరిగే గుర్తించి రోడ్ సేఫ్టీ కమిటీ లు ఏర్పాటు చేసి, అన్ని శాఖ ల సమన్వయము తో ప్రమాదాలకు గల కారణాలు గుర్తించి వాటికీ నివారణ మార్గాలు చేస్తూ రోడ్ ప్రమాదాల సంఖ్య తాగించడం జరుగుతుందన్నారు . అతివేగంతో బాధ్యతరహిత్య ప్రయాణాల వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల వలన ఎక్కువగా కుటుంబాలు విచ్చిన్నం అవుతున్నాయని, ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పక ధరించాలని విద్యార్థులకు సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపరాదని, చలికాలంలో మంచు వల్ల రోడ్డు స్పష్టంగా కనిపించకపోవడం కూడా ప్రమాదాలకు ఒక కారణమని దానికి తగిన విధంగా జాగ్రత్తలు తీసుకొని నెమ్మదిగా ప్రయాణించాలని కోరారు. ప్రధాన రహదారి పై నిరంతర పెట్రోలింగ్ చేస్తూ రోడ్డుపై వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, సీఐ అశోక్ కుమార్, రోడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, మున్సిపల్ కమీషనర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భద్రత కోసం పోలీసుల విస్తృత అవగాహన




నిర్మల్ జిల్లా సారంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చించోలి(బి) గ్రామంలోని జడ్పీహెచ్ ఎస్ పాఠశాల విద్యార్థులకు,జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఆదేశానుసారం ఈరోజు షి టీమ్, భరోసా అధికారులు,సిబ్బంది కలిసి ఏఎచ్ టీయు ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు సైబర్ నేరాలు, మైనర్ డ్రైవింగ్, ఫాక్సో చట్టం, షీ టీమ్ పని తీరు భరోసా సెంటర్ సేవలు,ఆన్లైన్ మోసాల గురించి , మొబైల్లో తెలియని లింకులు, ఫ్రాడ్ అకౌంట్లు, డిజిటల్ హరాస్మెంట్ మరియు ఆన్లైన్ వేధింపులపై జాగ్రత్తలు, వాటి నిరోధక చర్యలు, ఫిర్యాదు చేసే విధానం గురించి అవగాహన కల్పించారు. అంతే కాకుండా ఈవ్ టీజింగ్ వేధింపులు నివారణ.పబ్లిక్ ప్రదేశాల్లో జరిగే వేధింపులను ఎలా గుర్తించాలి, వెంటనే ఎలా స్పందించాలి, డయల్ 100, షీ టీమ్ హెల్ప్లైన్ నంబర్లను ఎలా వినియోగించుకోవాలి అనే వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ రవీందర్, ఎస్ఐ సుమాంజలి, షీ టీమ్ సిబ్బంది, భరోసా సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవానికి ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం

### అదిలాబాద్ ఎంపీ గొడం నగేష్



**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి నవంబర్ 22 ప్రజా జ్యోతి ::** ప్రతి పేదవాడికి ఇల్లు ఇవ్వడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని రైతు వేదికలో ఆసిఫాబాద్ ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన మండలాల లోని పివిటిజి లబ్ధిదారులకు పీఎం జన్మన్ కింద నిర్వహించే ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మి తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ పీఎం జన్మన్ ద్వారా ప్రతి పేద గిరిజనులకి ఇండ్లు అందించడమే లక్ష్యమన్నారు. ప్రస్తుత విడతలు ఇండ్లు రాని వారికి కూడా భవిష్యత్తులో అందించడం జరుగుతుందన్నారు. పివిటిజిల అభివృద్ధి కోసం వారి వారి గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో ఇప్పటికే మల్టీపర్పస్ సెంటర్లను ఏర్పాటు చేశామని వివరించారు వీటిలో అంగన్వాడి, హెల్త్ సెంటర్, కమ్యూనిటీ హాల్, లైబ్రరీ లాంటి సేవలన్నీ ఒకే చోట లభిస్తున్నాయన్నారు. పేద గిరిజనులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో 2169 ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. వీటిలో అత్యధికంగా ఆసిఫాబాద్, తిర్యానీ మండలాల్లో మంజూరైనట్లు వివరించారు. ఇండ్ల నిర్మాణాలలో ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. ఇండ్ల నిర్మాణానికి కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వాలు అందిస్తున్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవలక్ష్మి మాట్లాడుతూ మండలంలో 543 ప్రతిపాదనలు పంపించామని 449 మంజూరయ్యాయని మిగతావి కూడా మంజూరు చేయించడానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలలో దళారులను నమ్మి మోసపోకూడదని ఎవరికి వారుగా ఇండ్లు నిర్మించుకోవాలన్నారు. అప్పుడే వాటి నాణ్యత ప్రమాణాలు బాగుంటాయని సూచించారు కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో లక్ష్మీనారాయణ, హౌసింగ్ పిడి ప్రకాష్, డిఈ వేణుగోపాల్, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, మాజీ జెడ్పిటిసి నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ మల్లికార్జున్, లబ్ధిదారులు అధికారులు పాల్గొన్నారు

## మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం.ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**జన్నారం,నవంబర్22(ప్రజాజ్యోతి):** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో శనివారం ఇందిర మహిళ శక్తి చీరలను మహిళ సమైఖ్య సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకరావడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఇందులో భాగంగానే వడ్డీలేని రుణాలను అందజేయడం జరుగుతుందని ప్రత్యేకంగా మహిళల కోసం ఫ్రీ బస్సు సౌకర్యాన్ని కల్పించిందని అన్నారు. కుటుంబాన్ని సరిదిద్దడంలో మహిళలు ఆకాశమంత ఎత్తులో ఉంటారని అందుకే ఆకాశంకు ఉండే నీలి రంగును దృష్టిలో ఉంచుకొని బ్లూ కలర్ లో చీరలను ప్రభుత్వం డిజైన్ చేసిందని అన్నారు. అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని ఇళ్లు రాని వారికి రెండవ విడితలో తప్పకుండా ఆవకాశముంటుందని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ పీడీ అంజయ్య,ఐకేపీ ఏపీఎం లలిత కుమారి, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీ నారయణ,వైస్ చైర్మన్ సయ్యద్ ఫసిఉల్లా,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం సతీశ్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ మేకల మాణిక్యం, పార్టీనాయకులు ఇందయ్య. రమేశ్ మోహన్ రెడ్డి, శంకరయ్య,తదితరులు పాల్గొన్నారు